# ప్రథమ ప్రయత్నం

**"శ్రీ. వి. యస్."**

నేనూ ఒక కథ వ్రాయాలి' లోపలనుండి పైకి వచ్చింది ఐడియా. వచ్చిందే తడవు కథావస్తువు మొదలు కాగితం కలమువరకు చేతులో నున్నట్లనిపించింది రెడీగా. అసలు నన్నడిగితే కథారచన ఈ ఇరవయ్యో శతాబ్దములో సులభ సాధ్యమైనంతగా గత ఏ శతాబ్దంలో లేదంటే అది కాచి వడపోసిన సత్యం. ఈ ఆధునిక ప్రపంచ పురోగమనంలో చూచిన సినిమాలు, చదివిన ప్రేమ గాథల ఆధారంగా మానవుడు ఒక్క కథ వ్రాయలేకపోయ్యాడంటే...అసంభవము. నవరసభరితం,మృదుమధుర పదగుంఫితం, అసమానం ...అసలు ఇంకెన్నెన్నో కలిపి దినాని కొక కథైనా వ్రాయొచ్చని నా అంచనా.

నా దొక పవిత్ర ప్రణయ గాథ "సాయంకాలం సుందరభవన్ కాఫీ త్రాగి సినిమాహాలు వైపు నడిచాను ఆరుకు అరగంట ముందుగనే. పిక్చరు న్యూ రిలీజ్. మా నెల్లూర్లో ఫస్టు రిలీజ్ ఫస్టు షో చూడలేకపోయ్యాడంటే నాదొక పనికిమాలినవాడే. మగవారు బుకింగ్ దగ్గరేకాక ఆడవారి బుకింగ్ దగ్గరకూడా చాల రష్‌గా వుంది. చిన్న తరగతి టిక్కెట్లకు క్యూ లో నిలుచున్నవారు రోడ్డు వరకువున్నారు. సుందరం బుకింగ్ ఆఫీసులో మన పరిచయస్తుడు కాబట్టి మనటిక్కెట్ ఎప్పుడైనా మన చేతిలో పడుతుంది. దూరంగా నిల్చుని మాబ్ మెంటాలిటీ స్టడీ చేస్తున్నాను. అవసరం వచ్చినప్పుడు అబలలుకూడా సబలలే అనేది అక్కడ నిల్చుకొన్న ఎవ్వరైనా నిశ్చయించుకోక తప్పదు.

ఇంతలో ఒక రిక్షా వచ్చింది. జనమంతా ఒక్కసారి అటు చూచారు. ఒక సుందరి రిక్షా దిగి బండివాడికి డబ్బిచ్చింది. టిక్కెట్లివ్వటం ప్రారంభించారు. క్యూలో ఒక గొప్ప సంచలనం గలిగింది. ఎవరో క్యూలో నిలవకుండా గోడమీదికెక్కి బుకింగ్‌లో చెయ్యి పెట్టేటంటే క్యూలోవాళ్లు పట్టుకొని లాగుతున్నారు. పాపం! ఆలస్యంగా వచ్చినందున తనకిక టికెట్ దొరుకుతుందని ఆశలేకనేమో వెల వెల బోయిన ఆ అమ్మాయి ముఖము వికసించిన తెల్ల కలువై పోయింది. అంతమందిలో ఆ అమ్మాయి యొక్కతె అనాథగా కనిపించింది నా కన్నులకి. ప్రయత్నం చేసేదానికికూడా ధైర్యం చాలలేదేమో దూరంగా వచ్చి నిల్చుంది. టిక్కెట్లు తీసుకొన్నవారు మంచి సీట్లకొరకు పరుగెత్తుతున్నారు. ఆ అమ్మాయి అనాథ స్థితిని చూచి నా గుండె నీరైపోయింది. దగ్గరపోయి "టిక్కెట్ కావాల్నా?" అన్నాను. కలవరపడి ఒక్కసారి నా వైపు చూచింది. ఏమనుకొన్నదో ఏమో రూపాయి నా చేతిలో పెట్టబోతూ "థాంక్స్" అన్నది. 'అవసరం లేదులెండి, తెచ్చిన తరువాత తీసికొంటాను" అంటూ బుకింగ్ ఆఫీసు వైపు నడిచాను. ఆశాపూరితమైన [illegible] ఆ అమ్మాయి ముఖము వికసించటం, చిన్నారి చిన్నారి చిరుపెదవులమీద చిన్న చిరునవ్వు తొలకరించటం నే గమనించకపోలేదు. కాలేజీ స్టూడెంట్స్ చాల మందున్నా క్లాసుమేట్సెవ్వరూ కనిపించకపోవటం నా అదృష్టం.

రెండు బాల్కనీ టిక్కెట్లు కొని ఆ అమ్మాయి దగ్గరకు వచ్చాను. నే నూహించినంతవరకూ ఆ హాడావిడిలో మా విషయ మెవ్వరూ పట్టించుకోలేదనే నా వూహ. "లోపల పోదాము రండి!" అన్నాను. ఒక్క చిరునవ్వు నవ్వి నా వెంట బయలుదేరిం దా సుందరి. హాల్లో కూర్చున్నాం. హాలు నిండిపోయింది. ఆట ఇంకా ప్రారంభించలేదు. నా వెనుక సీట్లో మా ప్రక్కింటావిడ మేనత్త చెల్లెలు కూర్చొనుంది భర్తతో."

కథలో ఏదో వీక్‌నెస్ కనిపించింది నాకు. ఆ పరిస్థితిలో కథానాయకుడు, కథానాయికీ ప్రథమ వీక్షణానంతరం ఆరున్నరవరకు అనగా మరో అరగంటవరకు నిశ్శబ్దంగా నోరు మూసికొని కూర్చోవాలి. ఈజ్ ఇట్ పాసిబుల్? "ఛా" ఈ కథాగమనం ఏం బాగా లేదు. అయినా నేటి భాషాభ్యుదయోన్నతిలో వేలకు వేలు ప్రేమ గథల్లో నేను వ్రాసే ప్రేమగాథ ఒకటైతే మన ప్రత్యేకతేముంది. సరిగా లెక్కలేదు కాని ఇప్పటికి ఆరు నెలల తరువాత ఒక వంద డిటెక్టివ్ బుక్సయినా చదివినట్లు నా అంచనా. అందులో ఈ డిటెక్టివ్ కథలు తెనుగులో క్రొత్త. ఒక మంచి డిటెక్టివ్ కథ వ్రాస్తే! పై అభిప్రాయం రాగానే పై కాగితాలు త్రిప్పి క్రొత్త పేజీ ప్రారంభించాను.

"ప్రఖ్యాత డిటెక్టివ్ వీరకుమార్ కాఫీ త్రాగి ఈజీచేర్‌లో కూర్చొని పేపరు తిరగేస్తున్నాడు. కుమార్ ఇరువది రెండు, ఇరువది మూడు సంవత్సరాలకు పైబడని యువకుడు. అసమాన తెలివితేటలతో స్వతంత్రంగా పైకి వచ్చిన మేధావి. చిన్న వయస్సులోనే గొప్ప పేరు సంపాదించిన సాటిలేని మేటి డిటెక్టివంటె అతనే.

కుమార్ చేతి గడియారం చూచుకొన్నాడు. ఉదయం 8 గంటల 33 నిమిషాలు. ఇంతలో పనివాడు ప్రక్కన నిలబడి "బయట మీకొర కెవ్వరో వచ్చార్ సార్!" అన్నాడు. "లోపలం ప్రవేశపెట్టు" అన్నాడు గంభీరమైన కంఠంతో డిటెక్టివ్. పేపరు నుండి చూపు మరల్చుకో మరి రెండు నిమిషాల్లో ఒక యువ్వనవతి లోపల వచ్చి నమస్కరించింది. వయస్సు సుమారు పదునెనిమిదికి పై బడవు. ముఖం విచారంతో ఆవరించబడివున్నా ఆమె సహజ సౌందర్యమున కొక్క లోటూ లేదు. డిటెక్టివ్ ఆమెను కూర్చోమని కుర్చీ చూపించాడు. ఆమె కొంచెము సంశయించి కూర్చున్నది. "మీరు వచ్చిన పని?" అన్నాడు కుమార్ ఆమె ముఖములోకి సూటిగా చూస్తూ. ఆమె కొంచెం కష్టంమీద పలికే కంఠంతో "నేను చాలా ఆపదలో వున్నాను. రక్షించాలి" అన్నది. "ని కేసును నేను తీసికొంటున్నాను. నీకు వచ్చిన భయంలేదు. ఇంక నీవు చెప్పదలచుకొన్నది ప్రారంభించవచ్చు" అన్నాడు డిటెక్టివ్ గంభీరంగా. ఆమె ముఖంలో ఒక్కసారి ఆశా, ఆనందమూ ప్రతిబింబించాయి. సంతోషంతో ఒక చిరునవ్వు తొణికిం దా లేత పెదవులమీద. కుమార్‌కూడా కొద్దిగా నవ్వ దామె కండ్లల్లోకి చూస్తూ."

"ఛా, ఇదీ ఒక ప్రేమగాథగా తయారైంది. డిటెక్టివే వలిస్తే! కంచే...ఇంత వయస్సున్న అమ్మాయిని కథలోకి తీసికోవటమే తప్పు. తీసికొన్న తరువాత డిటెక్టివైతేమాత్ర మేంచేస్తాడూ? ఒక అద్భుతమైన ఐడియా వచ్చేసింది. వెరి వెరి న్యూ, మోస్టు అప్—టు—డేట్. ప్రేమ గాథలో ఒక డిటెక్టివ్‌ను పెట్టి కథ వ్రాస్తే! బహుశా ఇదే తొలి ఇన్‌వెన్షన్. తప్పకుండా కష్టపడైనా వ్రాస్తా నని చదలచుకొన్నాను. పూర్తిచేయక మానటం అసంభవం. కథ ప్రారంభించాను.

"నాన్నగారు జాబు వ్రాశారండి, తమ్మునికి జ్వరంగా వుందట. మొన్న రాత్రి నిద్రలో అక్కా-అక్కా అని పిలిచాడట. రామూని ఒక్కసారి చూడాలండి" అంది శాంత ఆఫీసునుండి వచ్చి రాకముందే భర్త శ్రీహరితో. శ్రీహరి ఒక పెద్ద షాక్ ఫీలయ్యాడు. అతని ముఖంలో విచారరేఖలు పొడచూపాయి. "ఏమండి ప్రయాణ మిద్దరమూ పోయి త్వరగా వద్దామండి" మళ్ళా అంది సావిత్రి ముఖం కడుక్కొవేదానికి వెళ్లిపోతూ.

శ్రీహరి ఒక గుమాస్తా. తన ఆఫీసర్ కలవంటె మండిపడుతాడు. ప్రభుత్వం నా సొమ్ము తింటున్నది దానికి శక్తికొలది న్యాయం చేకూర్చేదానికేకాని, సెలవు పెట్టి, సాధ్యమైనంత తప్పించుక తిరిగేదానికి కాదని అతని వాదం. తన పెండ్లి జరిగి ఆరు నెలలుకూడా కాలేదు. అంతకుముందు కూడా ఆ ఆఫీసర్ క్రిందనే పనిచేసేవాడు శ్రీహరి. పెండ్లి ప్రయత్నాలు సంబంధించిన తరువాత ఈ ఆరు నెలల్లో పెట్టిన్న శెలవు తన సర్వీసులో ఏ సంవత్సరమూ పెట్టలేదు శ్రీహరి. క్రొత్త పెండ్లికొడుకని కొంత గమనించకపోలేదు ఆఫీసర్. కాని పోయిన పర్యాయము [illegible] చూచి మండిపడ్డాడు. ఈ సంవత్సరములో [illegible] నా దగ్గరకు [illegible] వచ్చి [illegible] చెప్పాడు.

శ్రీహరి ముఖం కడుక్కొని కుర్చీలో కూర్చున్నాడు. ఏదో లైట్ టిఫిన్, కాఫీ ముందు పెట్టి

శాంత. అతను మౌనంగా టిఫిన్ చేస్తున్నాడు. అతని పలుకులకొరకు ఆశతో చెవులప్పగించి ప్రక్కన నిలుచుంది శాంత.

శ్రీహరికి ఈ ఆరు నెలలూ తన జీవితంలో ఒక ప్రత్యేక స్థాయిలో గడిచింది. పెద్దలులేని కాపురంలో చాల ఒడుదుడుకులుంటాయనీ, తాను ఒంటిగా స్వేచ్ఛాజీవిగా గడిపిన దినాల్లో తన సుఖజీవిత మంత రించిందనీ, నిరాశ చెందిన తను తన అపోహలు తలచుకొని చిరునవ్వు నవ్వాడు. అప్పటి తన జీవిత మొక 'సైకిలు' గమనము. నేటి తన జీవితమొక 'కారు' గమనము. తనకు ఆఫీసు గంటలు గడవట మొక యుగప్రాయము. సాయంత్రమొచ్చి శాంతతో మాట్లాడినంతవరకు తనకేదో తీరని లోప మున్నట్లనిపించింది. గడియారమెందుకో స్లోగా పోతుంది. ఆ ఆఫీసర్ నిమిషం వ్యవధిలేకుండా పని కల్పించటంలో కొన్ని కొన్ని సమయాల్లో పనిలో నిమగ్నత తనకు తెలియకుండనే కలుగుతుంది. ఎటు తిరిగి సాయంత్రమౌతుంది. ఇంటికి పోతాననే ఆశతోనే తన జీవితం ముందడుగు వేస్తుంది. ఇంట్లో శాంతకు అంతే. ఎంత నిదానంగా చేసినా ఇంట్లో పనిలేని కాలమే ఎక్కువగా కనిపిస్తుంది. శ్రీహరి ఇంట్లో కొచ్చిన కొన్ని క్షణాల్లోనే మళ్లీ ఆఫీసు గంటలు కొట్టినట్లనిపిస్తుంది.

కాఫీ పూర్తిచేసి ఒక్కసారి నిరాశతో ఆమె ముఖంలోకి చూచాడు శ్రీహరి. అనుకోకుండానే ఆమె చిన్న చిరునవ్వు నవ్వింది. శ్రీహరి ముఖం మాత్రము చాల గంభీరంగా వుంది. "ఏం చెయ్యమంటావు శాంతా ఆఫీసర్ శలవు అడగవద్దని పోయిన పర్యాయమే చెప్పినాడు" అన్నాడు. శాంత ముఖంకూడా విచారములో మునిగింది. కొంతకాలపు నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ శ్రీహరి అన్నాడు. "నామకు టెలిగ్రామిచ్చి నిన్ను బండెక్కిస్తాను. పోయి రామూను చూచిరా" అన్నాడు. బహుశా అంతకంటే గత్యంతరము లేదేమో ననిపించింది శాంతకు. ఇంటిదగ్గరున్నప్పుడు సాయంత్రానికొక వందసార్లయినా కొట్టేవాడు తన చిన్న తమ్ముడు రాము. అక్కను ఏడిపించటమంటే వాడికో సరదా. వాడిమీద నాన్నకు రిపోర్టులు చేయుటం శాంతకో సంతోషము. ఆ న్యాయమూర్తి నాన్నగారు ఒక్కసారీ వీరి వ్యవహారము పరిష్కారము చేయగలిగింది లేదు. ఆ విషయము తనే అనేకసార్లు ఒప్పుకొన్నాడు. ఆ అక్క తమ్ముళ్లు భోజనాలవద్ద కూర్చున్నప్పుడు వాళ్ల వ్యవహారాలు చాలవరకు వాళ్ళే పరిష్కారము చేసికొనేవాళ్లు. ఆ అక్క ప్రక్కనలేందే భోంచేసేవాడుకాదు తమ్ముడు శాంత పెండ్లికాని రోజుల్లో. పెండ్లయిన తరువాత రామూ ఒంటిగా భోంచేయడం నేర్చుకొన్నాడు.


తెల్లవారింది. ఎవరి పనులు వారు నిశ్శబ్దంగా త్వరత్వరగా చేసికొంటున్నారు. పది గంటలకు ఆఫీసు. తొమ్మిది గంటలకు రైలు. ఎనిమిది గంటలకే భోజనాలు పూర్తిచేశారా దంపతులు. శ్రీహరి [illegible]

శాంత గుడ్డలు మార్చుకొనేదానికి పోయి ఏదో సాధారణమైన దుస్తులతో వచ్చింది బయటకు. శ్రీహరి శాంతను చూచి "ఏమిటా వేషం, ఇంటికి పోతూ" అన్నాడు. "ఇది చాలులెండీ, మీరుకూడా రారు. పైగా తమ్మునకు బాగలేకపోయె" అంది శాంత వంటింట్లోకి పోతూ. శ్రీహరి కిదేం నచ్చలేదు. "జ్వరం ఇంకా తగ్గకపోతుందా? మొన్న పండుగ నాడు కట్టుకొన్న చీరె కట్టుకొనిపో" అన్నాడు శాంత దగ్గరకు పోయి. శాంతకు తప్పిందికాదు. పండుగ నాడు అమ్మగారింటికి పోయినప్పుడు తయారైనట్లు తయారైంది. బండివాడు వాకిట్లో నిలబడ్డాడు. శాంతకు ఇప్పటి దుస్తుల్లో శ్రీహరిని చూచేదానికి సిగ్గుగా వుంది. అద్దంలో రెండుసార్లు తన్ను తాను చూచుకొని ధైర్యంచేసి శ్రీహరి ముందు నిల్చింది. "ఏమండి పోయిరానా" అన్నది అతని కళ్లల్లోకి చూస్తూ. అతని ముఖంలో ఆనందము, విచారము ఒకదాని తరువాత ఒకటి కనిపిస్తున్నవి.

"ఈ సాయంత్రము కాఫీ త్రాగను, రేపు కాఫీ అయినా నీవొచ్చి ఇవ్వాలి ఇంట్లో పరిస్థితులు సవ్యంగావుంటే" అన్నాడు భారంగా. శాంత చాల కష్టంగా ఇంటితాళం వేసింది. ఇద్దరూ బండిలో కూర్చున్నారు.

స్టేషన్ వద్ద బండాగింది. శ్రీహరి శాంత కొక సెకెండు క్లాసు టిక్కెట్టు తనకొక ప్లాటుఫారము టికెట్టు తెచ్చాడు. శాంత తన టిక్కెట్టు చూచి "ఎందుకండి అనవసరంగా డబ్బు ఖర్చుచేయుటం" అంది. "థర్డు క్లాసులో నీవు ప్రయాణం చేయలేవు. వచ్చేటప్పుడుకూడా సెకెండు క్లాసులో రా" అంటూ ప్లాటుఫారం మీదికి నడిచాడు శ్రీహరి. ఆమె వెళ్లిపోయింది.

మరుసటిరోజు మధ్యాహ్నమేదో కాగితాలు తిరగేస్తున్నాడు శ్రీహరి ఆఫీసులో. పోస్టుమేన్ ఒక టెలిగ్రామిచ్చి సంతకం చేయమన్నాడు. శ్రీహరి సంతకం చేసి కవరు చింపాడు. చేతులెందుకో వణుకుతున్నాయి తెలియకుండానే. లోపల కాగితంలో "రామూ క్షేమం. శాంతను రేపు మూడు గంటల బండిలో పంపుతాను. స్టేషన్‌కు రావలసింది" మామ దగ్గరనుండి వచ్చింది టెలిగ్రాం. అంతా క్షేమంగా వున్నారు. కాబట్టి శాంతను కలసికోవటం ఒక దినం ఆలస్యమైన పరవాలేదనిపించింది శ్రీహరికి. రేపు



## శ్లేష

కాబోయే అల్లునితో మామగారిలా అన్నారు:

"ఇంతకూ నా డబ్బు చూసి మా పిల్లను పెళ్లి చేసుకోవటం లేదని నిన్నెలా నమ్మేది?"

"బాగానే వుంది. మీరూ నేనూ కూడా శాస్త్రో కాస్త్రో తెగించాలి. ఒకటి రెండేళ్ళలో మీరు దివాలా తీయరని మాత్రం నే నెలా నమ్మేది?" అన్నాడు అల్లుడు.

యువకుడు: నేను మీ కుమార్తెను అమితంగా ప్రేమించా నండి. ఆమె మనస్సుకే కించిత్తు కష్టం కలిగినా నేను ఓర్చుకోలేనంటే నమ్మండి.

పిల్ల తండ్రి: అలాగా పాపం! అంతగా ఆమె వెంట తిరిగితే ఇంకే మవుతుంది—నాకు ముందే తెలుసు. ఇంతకూ ఇప్పుడు నే నేం చెయ్యను?

మూడు గంటలకు స్టేషన్ పోవటమే వచ్చిన కష్టమంతా; ఆఫీసుటయిం వాచ్ట్రి. మళ్లీ ఆఫీసు కాగితం త్రిప్పాడు.

ఆ మరునాడు మూడు గంటలకు రైలు వస్తుంది. శ్రీహరి నిమిషాలు లెక్కపెట్టుకున్నాడు. మూడు గంటలకు ఆఫీసరుకు తెలియకుండా స్టేషనుకు పోవటమెట్లా అనేదే ఆలోచన. ప్రక్కసీటు కృష్ణమూర్తి నడిగాడు సలహా. వాడు టకీమని చెప్పేశాడు. రెండు తరువాత ఆఫీసరు ఇంటికి పోతానన్నాడు, తరువాత పోవచ్చునని. శ్రీహరి తన అదృష్టాన్ని తనే నమ్మలేకపోయాడు. రెండు గంటలకు ఆఫీసరూ, స్టాఫూ కార్లో కూర్చున్నారు. మరికొన్ని నిమిషాల్లో శ్రీహరి సైకిల్ రిక్షా ఎక్కాడు.

రైలు అతివేగంగా పరుగెడుతుంది. డిటెక్టివ్ జంబూరావ్ ఫస్టుక్లాసు పెట్టెలోనుండి సిగరెట్ పొగ వలయాలు ప్రపంచంలోకి వదులుతున్నాడు. పెద్ద కళ్ళు, విశాల ఫాలభాగము, తీక్షణమైన చూపులు, మనిషిలో ఒక గంభీరత. రైలుతో పందెమేసుకొన్నావా లన్నట్లు ఆకాశంలో పరుగెత్తే రెండు పక్షులను అందు తదేకదృష్టితో చూస్తున్నాడు.

బండి స్టేషన్లో ఆగింది. ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళతో ప్లాటుఫారము క్రిక్కిరిసింది. డిటెక్టివ్ జంబూరావ్ కూలీని పిలిచాడు. శ్రీహరి అటు ఇటు చూచి ఒక సెకండు క్లాసు కంపార్టుమెంటు వైపు పరుగెత్తాడు. కిటికీలోనుంచి లోపల తొంగిచూచాడు. అతని కళ్ళు తిరిగిపోయ్యాయి. 'శాంతా' అంటూ క్రింద పడిపోయ్యాడు. ప్రజలంతా ఆ పెట్టె వైపు పరుగెత్తారు. ఒక పదునెనిమిదేండ్ల యువతి. రక్తంలో పడుంది. ఆమె వీపున ఎవరో కత్తితో పొడిచి చంపారు. ఆజానుబాహుగు జంబూరావు అక్కడకు వచ్చాడు జనాన్ని త్రోసికొంటూ.

కథ ఇంతవరకు సాగింది. ఇంతలో ఎవరో తలుపు తీసికొని నా రూంలోకి వచ్చారు. ఇంకెవరూ,



ఫొటో: శ్రీ పి. వీరన్న

నూ వాడు కీను. ఎవడైనా మంచిపని చేస్తుంటే నెంకొట్టే వారడుదు. "ఏమిటోయ్ తెగ వ్రాస్తున్నావ్?" అంటూ ప్రారంభించాడు. వీడి ధాక కథ మధ్యలో నాకేం బాగాలేదు. కాని ఫ్రెండు. "నన్ను మాత్రం డిస్టర్బ్ చెయ్యకద్దురా, కథ మధ్యలో వున్నాను" కష్టంగా చెప్పేశాను. కానీ ఇంత ఇచ్చినమా వాడి ముందు పనిచెయ్యలేదు. "ఏదీ చూపు లేవోయ్" అంటూ కాగితాలు లాక్కున్నాడు నా చేతిలో నుండి. రచయితకు కలిగేయి ఉన రచనల నభినందించే టప్పుడు కలిగే ఆనందము మరెప్పుడూ ఉండదని గొప్ప రచయితలు అనుభవముమీద పలికిన నుడి. నాకిగా ఒక్కొ అనిపించింది. వాడు రెండు మూడు పేజీలు వెనుకకు త్రిప్పి చదివేదానికి ప్రారంభించాడు. నేను వాడి ముఖంలోని భావాల్ని స్టడీ చేస్తున్నాను. నూతన సంధలో నడిచే నా కథను చూచి నాడేమంటాడోనని. కథ చదివి నన్ను చాల అభినందిస్తాడని నాకు తెలుసు. నే నేదో ఆలోచించినట్లు నటిస్తున్నాను. నా సగం కథ చదివి ఒక్కసారి నా ముఖంలోకి చూచాడు వాడు. నేను చిన్న చిరునవ్వు నవ్వి 'ఏదో వ్రాస్తున్నానులేవోయ్ ప్రొద్దుపోక" అన్నాను. వాడొక్కసారి ఆ కాగితాలుచిసి ఓ మూల విసిరి కొట్టాడు. నాకు వళ్ళు మండిపోయింది. వాడు ఫ్రెండూ, పెద్దవాడు. ఏం చెయ్యటానికీ తోచ లేదు. నే లేచి నా కాగితాలు తెచ్చుకొని "నీ ముఖం ఇంతకన్నా బాగా వ్రాస్తావటోయ్ నీవు?" అన్నాను కోపంగా. "అసలు వ్రాయమని ఎవ్వడేడ్చాడోయ్ మనిన్ని" అన్నాడు వాడు. కొంతకాలం నిశ్శబ్దంగా గడిచి మిద్దరమూ. తరువాత వాడన్నాడు "రాత్రి భోజనంచేసి పండుకొన్నావు. చక్కని నవల చదువుకొంటున్నావు. అందరూ నిద్రపోతున్నారు. గడియారం పన్నెండు కొట్టింది. కిటికీ తెరచిన చప్పుడైంది. ఓకట్లో ఏదో మానవాకారం కదిలింది. మరుక్షణం రగమలో దూకింది. నీకు నోట మాట రాలేదు. కత్తితీసి నిన్ను పొడిచింది. ఏం చేస్తావ్" అన్నాడు. నాకు వళ్ళు మండిపోయింది. "నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావ్ ఫ్రెండని పోనిస్తున్నాను. బయటపో, ముందు నా రూంలోనుంచి" అన్నా వాడు కదల్లేదు. మరి కొంత నిశ్శబ్దం తరువాత వాడు ప్రశ్నించాడు నెమ్మదిగా, "అసలెందుకురా కథలు వ్రాయటం?" అని. వాడి అజ్ఞానానికి నాకు నవ్వొచ్చింది. "అయితే సాహిత్యమే అనవసరమా లోకానికి" అన్నాను నేను. వాడు వుపన్యాసం మొదలు పెట్టాడు. "కథలు వ్రాయటం తప్పని నే చెప్ప లేదురా. ఎందుకు వ్రాస్తున్నా మనేదే అర్థం చేసుకో మంటున్నాను. నీవు వ్రాసేది పదిమంది చదివేదానికేనా?" వాడి ప్రశ్న. "తప్పకా" అన్నాను నేను. ఆ పాఠకుడూ ఒక మనిషే కదా? నీ కథా నాయకుడు, కథానాయకీ సంసారము అంత సుఖంగా గడిపినట్లు సృష్టించావే. వాళ్ళల్లో ఒకడు చచ్చిపోతే రెండవవారి గతేమి?" అన్నాడు వాడు. "విధి" అన్నాను నేను. వాడు మొదలుపెట్టాడు మళ్ళీ. "విధి కాదురా, నీ తల కాయ...ఒరేయ్ ఒక్క ప్రశ్నకు జవాబు చెప్పరా?" నా డడిగాడు. "శాంతా శ్రీహరులు ఆ ఇంట్లోనే వుంటే ఆమె కేమీ అపాయం లేదుకదా? తమ్మునిమీద ప్రేమ కొద్దీ రాముడుకు జ్వరమంటే ఇంటికి పరుగెత్తింది శాంత. అనేది తప్పా? ఆఫీసరు శలవివ్వలేదు శ్రీహరికి పనికాదు కాబట్టి. ఆఫీసరు దుర్మార్గుడా? ఆ కారణం చేతనే భార్యతో పోలేకపోయాడు శ్రీహరి. అతనిది లోపమా? అంటే అందరూ వారి వారి విధ్యుక్త ధర్మాల్ని నెరవేర్చేటప్పుడు వారికి ఇంతటి భయంకర పరిస్థితు లేర్పడ్డాయంటే ఎవరు కారణం?" అన్నాడు వాడు తీక్షణంగా. "ఎవ్వరూ కాదు" అన్నాను నేను. "కాదు నువ్వు" అని అరచాడు నాడు గుద్దుతూ. "ఆ చల్లని కాపురాల్ని చూడలేని కంటి నొప్పి నీకు పట్టిందిరా" వాడు మళ్ళీ గర్జించాడు. వీడుకు చాల కోపం వచ్చినట్లుంది నా కథ చూచి. "అయితే నీ అభిప్రాయం ప్రకారం ఎట్లా పూర్తి చేస్తే బాగుంటుందిరా?" అని నెమ్మదిగా అడిగాను. ఏం చెప్తాడో చూద్దామని. "నా కేం తెలుసు నీవుగా కథకుడివి" అన్నాడు. కొంచెంసేపు నిశ్శబ్దంగా వున్నాము. వీడు మళ్లీ ప్రారంభించాడు: "నీ పడిగావు

జడ్జి: నీకు ఇల్లూ వాకిలీ పిల్లా జెల్లా ఉన్నారనుకుంటాను. ముగ్గురు బిడ్డలని కూడా విన్నాను. నీ భార్య కూడా చాల మంచిదై ఉంటుంది.

ముద్దాయి: చిత్తం నిజమేనండి.

జడ్జి: మంచిదే. ఐతే నీవు వారిని ఆరు మాసాల వరకూ కలుసుకొనే అవకాశం లేదు.

మీరు ఎప్పుడు రుచి చూడని చాలా మంచికాఫీ...




స్టేన్స్ ఎర్ర లేబిల్ ప్యూర్ కాఫీ మీకు కోరిన రుచి, బలము, నాణ్యతేగాక ఎన్నో కప్పుల కాఫీకూడ నిచ్చును. ప్రతి ప్యాకేజీపై స్టేన్స్ పేరుచూచి మరీ కొనండి. సాటిలేని నాణ్యతకు అదే మీగ్యారంటీ.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

Stanes
స్టేన్స్ ఎర్ర లేబిల్ ప్యూర్ కాఫీ
ప్రతి యొక్కరు కొనదగు
చక్కని కాఫీ

కర్నూలు డిస్ట్రిబ్యూటర్లు:
రాచమడుగు కృష్ణయ్యశెట్టి అండ్ సన్,
జనరల్ మర్చెంట్సు, కర్నూలు, ఫోన్: 46
ఆదోని డిస్ట్రిబ్యూటర్లు: ఎం. షాచ్. గుప్త అండ్ కో.,
జనరల్ మర్చెంట్సు, పోస్టు బాక్సు నం. 8, ఆదోని.

## అమాయకత

ఎక్స్‌ప్రెస్ బండి మహా వేగంతో పోతున్నది. ఉన్నట్టుండి అకస్మాత్తుగా బండి ఆగిపోయింది.

గార్డు బండి దిగి వరుసగా ప్రతి పెట్టెలోనూ విచారిస్తూ వచ్చాడు. చెయిన్ లాగిందెవరో ఏమి ప్రమాదం జరిగిందో నని ఆందోళన పడుతున్నారందరూ. చివరకు గార్డు ఇంజన్‌కు మూడవ కంపార్టుమెంటువద్ద వచ్చి ఆగాడు. లోపల ఒక ముసలమ్మ చలికి గడగడ లాడుతూ కూచున్నది. గార్డును చూడగానే,—

"చాలా కృతజ్ఞురాలిని. మీరు ఇక బండిని ఆప నవసరంలేదు. కానీ వేడి వేడిగా ఒక కప్పు టీ తెప్పించి యివ్వగల్గితే చాలు. చలి ఎముకల్ని కొరికేస్తున్నది" అన్నది.

కాబట్టి చెప్తున్నాను" అంటూ పైకి చూస్తూ "తమ్ముడు రామూ అక్కతో కొంతకాల ముండాలని కోరేడు. శాంతా, రాములు వచ్చారు. శ్రీహరి ఆనందంతో వాళ్ళని ఆహ్వానించాడు. సాయంత్రం శాంత రెండు కప్పుల కాఫీ కలిపి మొదట రామూ కిచ్చి తరువాత శ్రీహరి కిచ్చిందని పూరించు" అన్నాడు

"ఏడ్చినట్టుందిరా నీ పూరింపు అన్నాను" నేను.

"ఏంత?" అన్నాడు శీను.

"అయితే ఈ ప్రపంచంలో ఎవ్వడికీ ఏ కష్టాలు రాకుండా అంతా సుఖంగా బ్రతికి ఎవ్వరికీ తెలియకుండా చస్తారన్నమాట" అన్నాను.

"నేను చెప్పేది ఎవ్వడికీ కష్టాలు రావని కాదోయ్."

శీను చెప్పకపోయ్యాడు. "మాటకు చెపుతున్నాను. ఆ నాడూ ఆ ఆఫీసరే ఏదో పనిమీద స్టేషన్‌కురావచ్చు. శ్రీహరిని చూడవచ్చు. తన్నే మోసం చేశాడని మండిపడవచ్చు. శ్రీహరిని డిస్మిస్ చేస్తానవచ్చు" అన్నాడు. నాకు పాయింటు దొరికింది. "అప్పుడైతే మాత్రము ఎవ్వడూ కారణము కాకుండానే వాళ్ళ కాపురం నాశనంకాలేదా" అన్నాను నేను. "నన్ను చెప్పనీ" శీను అందుకొన్నాడు చిరునవ్వుతో. "ఆ ఆఫీసరుకు కోపమొస్తుంది. డిస్మిస్ చేసేదానికి పూనుకొంటాడు. కానీ ఆ ఆఫీసర్‌కూడా ఒక మానవుడే కదా? ఆ పసిపిల్లవాడు ఆనందంతో బండి దిగి బావ దగ్గరకు పరుగెత్తాడా? శాంతకూడా చిరునవ్వు నవ్వుకొంటూ శ్రీహరివద్ద కొస్తుందా? వాళ్ళంతా ఆనందంతో బండెక్కుతుంటే చూచిన ఆ ఆఫీసర్ మనసెట్లుంటుంది? అతనికీ అదో మనోహర ఘట్టం. శ్రీహరి నక్కడేమన్నిస్తాడు" అన్నాడు. 'నాకేం నచ్చలేదోయి నీ ముగింపు దీనివల్ల చాలా పాత్రలకు దెబ్బ తగులుతుంది" అన్నాను నేను. ఏ పాత్రకీ అన్నాడు మా శీను. "రైలులో ఒక ప్రఖ్యాత డిటెక్టివున్నాడా? అతని పాత్రకేం న్యాయము చేకూర్చావ్" అన్నాను.

వాడికి మళ్ళీ ఒక్కసారిగా కోపం వచ్చేసింది. కండ్లెర్రబడ్డాయి. ఆ డిటెక్టివ్‌కు మధ్యలో పొట్ట ఫెయిలయిందని వ్రాయవోయ్" అన్నాడు తీక్షణంగా.

నేను నవ్వక తప్పిందికాదు. శీను చెప్పాడు. "ఎవ్వడైనా ఒక డిటెక్టివ్‌ను బ్రతికిద్దామని రోజుకో హత్య సృష్టిద్దామా? అంత మాత్రానికి ఆ డిటెక్టివే చస్తే ఏం పోయింది. నే చెప్పదల్చుకొన్నదేంటంటే కష్టాలెవ్వరికీ రావనికాదురా. ప్రతివాడికీ అంతో ఇంతో వుంటుంది. వాడి కష్టాలు వాడు చూసుకొంటే చాలు. ప్రక్కనున్న వానినెత్తిన రుద్దక. ఎవరి కష్టాలున్నా విని సానుభూతి చూపినంత పుణ్యం. ఎవడైనా తన కష్టాలొక పది నిమిషాలు మర్చిపోదామని ఏదైనా చదువదల్చుకొంటే, వాడి కళ్ళముందు హత్యలు, డిటెక్టివ్‌లు తయారైతే వాడేం చెయ్యాలి. విసిరి మూలకొట్టకా కాయితాలు. నీ కథ చదివిన తరువాత వాడికేదయినా తృప్తి కలగాలి. మీ కథానాయకుడు శ్రీహరి ఎంత మంచివాడు. ఏ తప్పూ లేక జీవితం గడుపుతున్నాడా? అటువంటివాడు ఊహాతీతమైన తలకుమించిన ఒక దృశ్యం చూచాడు. దానేం చేశాడు. ఎందుకు తనకాశిక్ష?" కొంచమాగాడు మా శ్రీనివాసులు. "నీవు చెప్పిందే బాగుంది" అన్నాను నేను.

నేను చెప్పేది మానవ ప్రయత్నాలకు ఫలిత ముండాలి. శీను చెప్పాడు. "ప్రయత్నాలొక త్రోవ, ఫలితమింకో త్రోవ అయితే ఇక ఆశలేని ఈ ప్రపంచం సాయంత్రంవరకైనా బ్రతుకుతుందా అని. మన ప్రయత్నం మనం చేద్దాం. సర్వత్రా సుఖాన్నే మనం కోరుదాం. అంత కలితంగా ఏమైనా జరిగిందా? మరొకసారి అటువంటిది చూడకుండా ఆశిద్దాం. మళ్లీ మళ్లీ ఆ భయంకరాన్ని లోకానికి చూపించటమెందుకూ అంటాను అన్నాడు. "నిజమే" నన్నాను,

